

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com



www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 24TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 323 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 24 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 323 వెల : రూ. 3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## నేపాల్లో లోయలో పడ్డ బస్సు: 18మంది మృతి

ఖాట్మండ్,ఫిబ్రవరి23 నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ధాడింగ్ జిల్లాలో ఓ ప్రయాణికుల బస్సు లోయలో పడి 18 మంది మృతిచెందారు. మరో 28 మంది గాయపడ్డారు. పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా సోమవారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగింది. బస్సు అదుపుతప్పి త్రిశూలీ నదిలోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో బస్సులో 45 మందికి పైగా ప్రయాణికులున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు,

➢ 2వ పేజిలో..

# 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

- మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు
- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం
- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు
- అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు
- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



హైదరాబాద్,ఫిబ్రవరి23 అక్షరం న్యూస్)హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవేశ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ. 2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్‌అండ్‌టీకి చెల్లించేలా.. రూ. 13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహ నకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన పక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు

➢ మిగతా 2వ పేజిలో..



## వికసిత బెంగాల్ బాధ్యత నాది

- ఆందోళన కలిగించేలా బెంగాల్లో చొరబాట్లు
- బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం
- బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 అక్షరం న్యూస్) పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగ నున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు

➢ మిగతా 2వ పేజిలో..

## ఇండియా కూటమి నేతగా రాహుల్ తప్పుకోవాలి

### నాయకత్వాన్నా ప్రాంతీయ పార్టీలకు అప్పగించాలి

### కాంగ్రెస్ నేత శంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు

కోల్‌కతా,ఫిబ్రవరి23అక్షరం న్యూస్) కాంగ్రెస్ వెటరన్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి సొంత పార్టీపై విమర్శల దాడి చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి సారథ్య బాధ్యతల నుంచి రాహుల్‌గాంధీ తప్పుకోవాలని, ఆ బాధ్యతలను ప్రాంతీయ పార్టీల నేతలకు అప్పగించాలని కోల్‌కతాలో మీడియాతో మాట్లాడుతూ ఆయన సూచించారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, ఎంకే స్టాలిన్, తేజస్వి యాదవ్ వంటి సమర్థులైన నేతలు రాహుల్ గాంధీ నుంచి పగ్గాలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల పలు ఎన్నికల్లో వైఫల్యాలను చవిచూడడాన్ని

➢ మిగతా 2వ పేజిలో..



## తమినాడులో సర్ ప్రక్రియ పూర్తి

### రాష్ట్రంలో 74 లక్షల మంది ఓటర్ల తొలగింపు

### తుది జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం

చెన్నై,ఫిబ్రవరి23 తమిళనాడు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ప్రక్రియ పూర్తికావడంతో తుది జాబితాను ఎన్నికల సంఘం సోమవారంనాడు విడుదల చేసింది. సవరించిన జాబితా కింద రాష్ట్రంలోని 74 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి ఈసీ తొలగించింది. మొత్తం 5.67 కోట్ల మంది ఓటర్ల బాజితాలో చోటుచేసుకున్నారు. ఎస్ఐఆర్ పక్రియకు ముందు 6.41 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. సోమవారంనాడు చెన్నైలో ఏర్పాటు

➢ మిగతా 2వ పేజిలో..



## త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం

### వచ్చే జూన్2వ తేదీలోగా అవాంతరాలు అధిగమించాలి

### కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23అక్షరం న్యూస్) సిద్దిపేట జిల్లా అకన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు పనులను త్వరలో పూర్తి చేస్తామని సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. పనుల పురోగతికి అడ్డుగా ఉన్న చట్టపరమైన అవాంతరాలన్నింటినీ అధిగమిస్తామని వివరించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై సోమవారం మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌తో కలిసి సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను ఇరిగేషన్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకొన్నారు.

➢ మిగతా 2వ పేజిలో..



## ఎపిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు


అమరావతి,ఫిబ్రవరి23 రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు

➢ మిగతా 2వ పేజిలో..

# సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం కృషి

- వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు

కల్తీపాల మృతుల కుటుంబాలకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియా



- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి,ఫిబ్రవరి23 సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాజకీయంగా కూడా వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటు న్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో సోమవారం సంక్షేమ బ్జడెట్ కేటాయిం పులపై చర్చించారు. సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఆటో కార్మికులు, మత్స్యకా రులు, చేనేతలకు కూడా మేలు

➢ మిగతా 2వ పేజిలో..



## పలు జిల్లాల్లో వడగళ్ల వాన

- పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం
- పంటలకు తీవ్రంగా నష్టంతో రైతుల ఆందోళన

హైదరాబాద్,ఫిబ్రవరి23 తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం అకస్మాత్తుగా వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్

➢ మిగతా 2వ పేజిలో..

# 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు

➢ మొదటి పేజీ తరువాయి

చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జన గణన ప్రక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం కీలక ఆమోదం తెలిపింది. ఈ భారీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన తొలి విడత ఇండ్ల గణన అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు ఈ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కేబినెట్‌కు వివరిస్తూ, మే 11వ తేదీన ఈ గణనను ప్రారంభించి జూన్ 9వ తేదీ వరకు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ హౌజ్ లిస్టింగ్ పక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశిరచిన 34 ప్రశ్నలతో కూడిన నమూనా పత్రాన్ని ప్రభుత్వం వినియోగించనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించేందుకు సుమారు 84 వేల మంది ఎన్యుమ రేటర్లను, వారికి దిశానిర్దేశర చేసేందుకు నోడల్ ఆఫీసర్లను కలిపి మొత్తం 89 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను ఈ విధుల్లో భాగస్వాములను చేయనున్నారు. తొలి దశ విజయవంతంగా ముగిసిన తర్వాత, అసలైన రెండో దశ జన గణన పక్రియను వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల అంచనాకు ఈ గణన ఎంతో కీలకం కానున్న నేపథ్యంలో, ఎలాంటి లోపాలు లేకుండా ఈ పక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన పక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.

## నేపాల్లో లోయలో పడ్డ బస్సు: 18మంది మృతి

➢ మొదటి పేజీ తరువాయి

రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, అతివేగం వల్లే ఈ ఘటన జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

## సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం కృషి

➢ మొదటి పేజీ తరువాయి

చేశామని తెలిపారు. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. 10 లక్షల బంగారు కుటుంబాలను లక్షమంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని వివరించారు. 'నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాలనిస్తుంది. అట్టడుగున ఉన్న పేదవర్గాలనూ ఆదుకునేలా పీ4 ప్రణాళికలు ఉన్నాయి. పూటగడవని పేదవారిని ఎలా పైకి తీసుకురావాలో అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిరచారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పేదరికం ఉండరాదు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా కూటమికి 94 శాతం విజయం కట్టబెట్టారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కమిషన్ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సమయానికి రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బీసీ జాబితాలోని కొన్ని వర్గాలను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 'ఎస్సీ వర్గీకరణ తెచ్చి.. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కింది. గిరిజనుల కోసం తెచ్చిన జీఓఎంఎస్ నంబర్-3ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంపై ఏం చేయాలో గిరిజన సంఘాల నుంచి అభిప్రాయలు సేకరించి ముందుకెళ్తాం. మైనార్టీ వర్గాలకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించిందని సీఎం చెప్పారు. రాజమహేంద్రవరం లోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని.. ఎనిమిది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్దారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు.

## వికసిత బెంగాల్ బాధ్యత నాది

➢ మొదటి పేజీ తరువాయి

కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ధి చేకూర్చామని, ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు.'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటు న్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలుకన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఏపిలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

➢ మొదటి పేజీ తరువాయి

మొత్తం 10,57,899 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 5,31,275 మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి నుంచి అంటే మంగళవారం నుంచి మొదలయ్యే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం1,537 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎలాంటి గాడ్జెట్‌లకు అనుమతి లేదని ఇప్పటికే విద్యార్థులకు బోర్డు స్పష్టం చేసింది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది. అలాగే ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యా సంవత్సరంలో చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో మొదటి సంవత్సరం గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, హిస్టరీ స్జబెక్టులకు 32 పేజీల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. మిగిలిన, బ్యాక్‌లాగ్ స్జబెక్టులకు, రెండో సంవత్సరం అన్ని స్జబెక్టులకూ 24 పేజీల బుక్‌లెట్‌ను అందజేయనున్నారు. ఈ బుక్‌లెట్‌లోనే విద్యార్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు.విద్యార్దులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకెళ్లకుండా పరిశీలించి లోపలికి అనుమతించారు. బాలురు కు పురుషులు, బాలికలకు మహిళా సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి పరీక్ష కావడంతో విద్యార్దులు వెంట తల్లి తండ్రులు వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లారు..విద్యార్దులు ఉత్సాహంగా ఒకరిని ఒకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ లోపలికి వెళ్ళారు. ఉదయం చేరుకున్న విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్స్ నెంబర్ల సరి చూసుకొని పరీక్ష కేంద్రం లోపలికి వెళ్ళారు.

## ఇండియా కూటమి నేతగా రాహుల్ తప్పుకోవాలి

అయ్యర్ ప్రస్తావిస్తూ, మమతా బెనర్జీని దూరం చేసుకోవడం వల్లే కాంగ్రెస్ బలహీనపడిందని అభిప్రాయపడ్డారు. మమతా బెనర్జీ లేకుంటే 'ఇండియా' కూటమి ఉనికికే ప్రమాదమని అన్నారు. కూటమి బాధ్యతలను తన చేతిలో పెట్టుకోకుండా ప్రాంతీయ పార్టీల నేతలైన స్టాలిన్, మమతా దీదీ, అఖిలేష్, తేజస్వి, ఇంకెవరికైనా రాహుల్ గాంధీ అప్పగిస్తారని ఆశిస్తున్నానని, వారయితే ఎక్కువ సమయం కేటాయించగలరని అయ్యర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీపై మణిశంకర్ అయ్యర్ నిశిత విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పాల్గొన్న ఒక కార్యక్రమానికి అయ్యర్ హాజరయ్యారు. పినరయి విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. త్వరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పినరయి విజయన్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో నెట్టింది. మణిశంకర్ అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదని, ఆయన వ్యాఖ్యలు, వ్యాసాలు పూర్తిగా ఆయన వ్యక్తిగతమని పేర్కొంది. కాగా, 'ఇండియా' కూటమి నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ అయ్యర్ చేసిన తాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ వెంటనే స్పందించింది. రాహుల్ గాంధీ మాత్రమే ఇండియా కూటమిని సమర్థవంతంగా ముందుకు నడిపించగలరని, బీజేపీని ఎదుర్కొనగలిగే సత్తా రాహుల్‌కే ఉందని ఆ పార్టీ నేత ఇమ్రాన్ మసూద్ వ్యాఖ్యానించారు. బెంగాల్ కాంగ్రెస్ నేతలు సైతం అయ్యర్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ పార్టీకి చాలాకాలంగా మణిశంకర్ అయ్యర్ దూరంగా ఉన్నారని, బెంగాల్ నుంచి ఐదు రాజ్యసభ సీట్లు ఖాళీగా ఉండటమే మణిశంకర్ అయ్యర్ తాజా వ్యాఖ్యలకు కారణం కావచ్చని బెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్ రాయ్ అన్నారు.

## పలు జిల్లాల్లో వడగళ్ల వాన

➢ మొదటి పేజీ తరువాయి

జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. భారీ గాలులు, వడగళ్ల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్దిపేట, దుబ్బాక పట్టణాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయ మయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ్ల వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వడగళ్ల వర్షంతో పంటలు నేలకూలిపోయాయి. అలాగే మరోవైపు ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. నష్టాలను అంచనా వేయడానికి సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. రైతులకు నష్టం జరిగిన ప్రాంతాల్లో నివేదికలు సేకరిస్తున్నారు.

## తమినాడులో సర్ ప్రక్రియ పూర్తి

➢ మొదటి పేజీ తరువాయి

చేసిన మీడియా సమావేశంలో తమిళనాడు చీఫ్ ఎలక్షన్ అధికారి అర్చనా పట్నాయక్ ఈ జాబితాను విడుదల చేశారు. తాజా జాబితాలో 5.67 కోట్ల మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 2.77 కోట్ల మంది పురుషులు, 2.89 కోట్ల మంది మహిళలు 7,617 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ÷-లకెయిమ్‌లు, అబ్జెక్షన్ పీరియడ్‌లో దాఖలు చేసిన దరఖాస్తులను సమీక్షించి మార్పులు చేసినట్టు ఎన్నికల కమిషన్ తెలిపింది. 2025 డిసెంబర్ 19 నుంచి 2026 జనవరి 30 వరకూ ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించాల్సిందిగా 4.38 లక్షల అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 4.23 లక్షల ఎంట్రీలను వెరిఫికేషన్ అనంతరం తుది ఓటర్ల జాబితా నుంచి తొలగించామని పేర్కొంది. ÷ూగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఈ వేసవి సీజన్‌లోనే జరగనున్నాయి. కేరళ, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి, అస్సాం ఎన్నికలు కూడా ఇదే పీరియడ్‌లో జరగాల్సి ఉన్నాయి.

## త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేస్తాం

➢ మొదటి పేజీ తరువాయి

అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 1.6 లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు పనులు పర్యావరణ అనుమతులతోపాటు న్యాయపరమైన చికులు ఏర్పడటంతో మందగించాయని వివరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా భూసేకరణ నిధుల మంజూరుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదని, జూన్ 2కు ముందే ఆ ప్రక్రియను పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కరీంనగర్, జనగామ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఆర్ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, ఈఎన్సీ జనరల్ రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పీ సి సి ) లీగల్, హ్యూమన్ రైట్స్ ౘ ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా అడ్వకేట్ మారపాక రమేష్ కుమార్.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ – :**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ( టి పీ సీ సి) లీగల్, హ్యూమన్ రైట్స్ ౘ ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ, న్యాయరంగంలో అనుభవం కలిగిన రమేష్ కుమార్ పార్టీ లీగల్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.మానవ హక్కుల పరిరక్షణ, బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడం మరియు ఆర్‌టీఐ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. మారపాక రమేష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు న్యాయం అందించే దిశగా నిబద్ధతతో పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.
ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు, రాష్ట్ర టీపీసీసీ సెల్ కన్వీనర్ ఆకుల సత్యనారాయణ మూర్తి, రాజ్ కుమార్ పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు, పడిసిరి శ్రీనివాస్, న్యాయవాదులు యెర్రా కామేష్, అంబటి రమేష్, ఎర్రపాటి కృష్ణ,సమంత్, వడ్లకొండ హరి తదితరులు అభినందనలు తెలిపారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.ఎంను కలిసిన ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్...!

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ – :**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో రిటైర్డ్ ఉద్యోగులు ఖాళీ చేసిన క్వార్టర్స్ లలో రేకులు పలగొట్టి మరియు డోర్స్ తీసివేయడం జరుగుతుంది, డోర్స్ మరియు రేకులు తీయడం వల్ల పక్కన నివసిస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇబ్బందికరంగా ఉంది అని ముఖ్యంగా చెత్త చెదారం పేరుకుపోయి జంతువులు, పాములు, నివాసం ఏర్పరచుకుంటున్నాయి కావున వాటిని కూలగొట్టకుండా ఉంటే ఉద్యోగులు దాంట్లో ఉండడానికి ఆస్కారం ఉంటుందని అట్టి క్వార్టర్స్ నందు సింగరేణి ఉద్యోగి లేదా మాజీ ఉద్యోగి లేదా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి ఉండటం జరుగుతుంది వారందరూ సింగరేణి కొరకు సర్వీస్ చేసిన లేదా సర్వీస్ చేస్తున్న ఉద్యోగులే కాబట్టి వారి కొరకు ఉద్యోగి ఖాళీ చేసిన క్వార్టర్స్ రేకులు డోర్లు తీయకుండా డోర్ లాక్ చేయవలసిందిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ జిఎం ఆఫీస్ నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజును కలిసి క్వార్టర్స్ లలో ఉన్న సమస్యలను వారికి వివరించడం జరిగింది. సింగరేణి కొత్తగూడెం ఏరియాలో అండర్ గ్రౌండ్ నందు పనిచేయుచున్న సీనియర్ జనరల్ అసిస్టెంట్లను సర్ఫేస్ లో త్వరగా ఇచ్చే విధంగా చూడాలని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను ముందుగా ఫుల్ ఫీల్ చేసి కనీసం150 మంది వరకు ఇచ్చే విధంగా చూడాలని, అలాగే వీకే కోల్ మైన్స్ నందు పని చేస్తున్న ఉద్యోగులను వివిధ ఉపరితల గనులకు / డిపార్ట్మెంట్ లకు డిప్రెషన్ పై వెళ్లిన వారిని వీకే కోల్ మైన్స్ నందు బొగ్గు ఉత్పత్తి చేయనున్నందున పేరెంట్ మైన్ వీకే కోల్ మైన్స్ కు మరల



తీసుకురావాల్సిందిగా కోరడమైనది మరియు కొత్తగూడెం ఏరియాలోని వివిధ కార్మిక సంబంధ సమస్యల గురించి జిఎం తో చర్చించడం అయినది, జిఎం సానుకూలంగా స్పందించి పై అధికారులతో సంప్రదించి త్వరగా ఇచ్చే విధంగా చూస్తానని తెలియజేశారు.

# ప్రతి పేదకుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి.

పేద ఇంటి ఆడబిడ్డలకు ప్రభుత్వ భరోసా అభినందనీయం.
ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్.
అభివృద్ధి, ప్రజా సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తున్నా.
కార్పొరేషన్ ఫలితం అభివృద్ధిపై ప్రజలు ఇచ్చిన తీర్పుకు నిదర్శనం.

**రూ.1.98కోట్ల విలువైన సంక్షేమ చెక్కులు అందించిన ఎమ్మెల్యే.**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**



భద్రాద్రి కొత్తగూడెం /
కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ – : నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం భారీ ఎత్తున సంక్షేమ ఫలాలను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్ధిదారులకు రూ. 1.68 కోట్ల విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో ఒకే దఫాలో పెద్దమొత్తంలో 307 మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరుకావడం హర్షణీయమన్నారు. అనంతరం, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స పొందిన 72 మంది బాధితులకు రూ. 30.75 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా అందజేశారు. ప్రజాపక్షం వహించే నాయకుడిగా, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సాయం అందే వరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యతని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పథకాలను అందజేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలితకుమారి, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణప్రసాద్, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కొలువుదీరిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు.

## ప్రమాణ స్వీకారం చేయించిన మున్సిపల్ కమిషనర్ సుజాత.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ – :
కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారిల సమక్షంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 8 మంది కార్పొరేటర్లు వేల్పుల వీరమ్మ, మల్హోత్రా సాగర్, భీమా శ్రీవల్లి, గుగులోత్ రాంబాబు, మల్లెల స్వప్న, సింధు తపస్వి, బత్తుల మధుచంద్, గుణ చరిత్ చేత ప్రమాణ స్వీకారం చేయించిన మున్సిపల్ కమిషనర్ కె. సుజాత.


ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు సన్మానం.

ప్రమాణస్వీకార అనంతరం బిఆర్ఎస్ కార్పొరేటర్లను ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో.. ఆయన సూచన మేరకు స్థానిక బిఆర్ఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. 8 మంది కార్పొరేటర్లకు శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్ లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, సయ్యద్ ఇస్మాయిల్, బీమా శ్రీధర్, మల్లెల రవిచంద్ర, కాంపెల్లి కనకేష్, కొట్టి వెంకటేశ్వర్లు, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, రాజేష్ (కన్ని), సంకు బాపన అనుదీప్, ముత్యాల రాజేష్, కరాటే శ్రీనివాస్ యాదవ్, బట్టు మంజల, వీరన్న, డాబా శంకర్, దుర్గాప్రసాద్, వాసుమల్ల గౌతం, మరియు కార్పొరేటర్ల కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రెడ్ల అహంకారాన్ని దించే వరకు పోరాటం..!

## నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి
## ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నడిమింటి శ్రీనివాస్



**నాగర్ కర్నూల్ టౌన్ క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 23:**
నాగర్ కర్నూల్ టౌన్ కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించిన రజక, బీసీ సంఘాలు, రెడ్ల అహంకారానికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని, నిందితులను తక్షణమే అరెస్టు చేయకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని నడిమింటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రజక మహిళపై జరిగిన దాడిని ఖండిస్తూ నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగినది. కార్యక్రమానికి నేషనల్ దోబి రిజర్వేషన్ సంఘ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి, రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఆశన్న, కొత్తకొండ శ్రీలక్ష్మి, తదితర బీసీ సంఘాల నాయకులు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, బాలకృష్ణ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి కారు బోల్తా. ఇరువురికి గాయాలు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి – 22(అక్షరం న్యూస్ )**
అతి వేగం తో ప్రయాణిస్తున్న ఒక కారు అదుపు తప్పి బోల్తా పడింది ఈ ఘటన ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంబీరావు పేట్ మండలం లింగన్న పేట్ గ్రామానికి చెందిన వ్యక్తి సెల్ఫ్ డ్రైవింగ్ కు తీసుకోని ముస్తాబాద్ కు వెళుతున్న క్రమంలో చీకోడ్ గ్రామానికి చెందిన బాల మల్లవ్వ ముస్తాబాద్ వరకు లిఫ్ట్ అడిగి ఎక్కింది. కార్ చీకోడ్ గ్రామ శివారులో వేగంగా చెట్టు ను డీకోట్టి పల్టీ కొట్టడం తో కార్ లాక్ పడి అందులో ఉండి పోయారు వెంటనే స్థానికులు ప్రమాధాన్ని గమనించి ముందు అద్దం పగలకొట్టి వారిని బయట కు తీశారు. కార్ లో ప్రయాణిస్తున్న మహిళ నడుము కు తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం. పోలీసులు ఘటన స్థలం చేరుకొని ప్రమాద తిరును పరి శీలించారు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు

# గూడెం లో ఉజ్వల గ్యాస్ సిలిండర్ల పంపిణి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి –22(అక్షరం న్యూస్ )**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్లను ముస్తాబాద్ మండలం గూడెం గ్రామం లో గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, ఉపసర్పంచ్ దగ్గు భవిత నవీన్ లతో కలసి స్థానిక బీజేపీ నాయకులు. లబ్ధిదారుల కు అందచేసారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధులు గా ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి బీజేపీ నాయకులు మల్లారపు సంతోష్ రెడ్డి లు హాజరయ్యారు
ఈ సందర్భంగా సర్పంచ్, మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద నిరుపేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని ఇట్టి పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,శక్తి కేంద్రం ఇంచార్జి ప్రశాంత్, జిల్లెల్ల మల్లేశం, బీజేపీ నాయకులు చిట్నే ని శ్రీనివాస్ రావు, దుంపలపల్లి అజయ్ గౌడ్, పెంటం నరేష్, మెంగని అనిల్, పరకాల రాజు, అల్వాల సురేష్, మిధున రాజు, కుంట రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు పార్టీ నాయకులు గ్రామ యువత ప్రజలు పాల్గొన్నారు

# రజక కులస్తుల పై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**నడిమింటి శ్రీనివాసులు (నేషనల్ దోషి రిజర్వేషన్ సన్ జాతీయ అధ్యక్షులు)**
మహబూబ్నగర్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 23: మహబూబ్నగర్ టౌన్ కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులస్తులపై జరిగిన దాడికి నిరసనగా మహబూబ్నగర్ పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పలువురు బీసీ నాయకులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు. కుల వివక్ష చూపుతూ గ్రామ సర్పంచ్ రెండు నెలల చిన్నారి అని కూడా చూడకుండా విచక్షణ రహితంగా ప్రవర్తించి బాలికను చంపారు. ఈ రెడ్ల అహంకారం దించే వరకు పోరాటం కొనసాగుతుందని వారిని తక్షణమే అరెస్టు చేసి వారి కుటుంబానికి న్యాయం చేయాలని నడిమింటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షులు దుర్గేష్, గౌరవాధ్యక్షులు నాగరాజు, రవిశంకర్, బుచ్చన్న కిషోర్, రవి, ఈశ్వర్, వెంకటన్న, గంగన్న, డాక్టర్ విజయకుమార్, నడిమింటి శ్రీనివాసులు నేషనల్ దోషి రిజర్వేషన్ సన్ జాతీయ అధ్యక్షులు, శ్రీనివాస్ బీసీ సమాజ్ ఆసన్న, తెలుగు సత్తయ్య, కళాకారులు బృందం ఝాన్సీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# ఐ.యల్.పి.ఏ మహిళ న్యాయవాదుల సదస్సు జయప్రదం చేయండి.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ - :

ఫిబ్రవరి 28 న హైదరాబాద్ లో జరిగే ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్.పి.ఏ) తెలంగాణ రాష్ట్ర మహిళా న్యాయవాదుల సదస్సు ను జయప్రదం చేయాలని ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాధనాల భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనపరెడ్డి గోపి కృష్ణ ప్రసంగిస్తు మహిళా న్యాయవాదులకు వృత్తి నైపుణ్యం లో శిక్షణతో పాటు, న్యాయవాదుల సమస్యలు పరిష్కరం కోసం తీస్కునే చర్యలు గురించి చర్చించి నిర్మాణాత్మక నిర్ణయలు తీస్కోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సితక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు సుజాత ఛౌడంటే తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయి లో ప్రముఖ మహిళా న్యాయవాదులు పాల్గొని ప్రసంగించనున్నారని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రోఫేషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భాధ్యులు ఆడపాల పార్వతి, మల్లెల ఉషా రాణి, కాకటి నీలివేణి, గుమ్మడి శాంత, లక్ష్మి సరిత, బేబి షామిలి, నకిరేకంటి ఉమా, న్యాయవాదులు రేపాక మనోరమా, కాటబోయిన స్వర్ణలత, నాగ శ్రావంతి, ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.




# పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ - :



మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో పబ్లిక్ పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు, సి-సెంటర్ కస్టోడియన్లు, మండల విద్యాశాఖాధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలక అంశం కావడంతో పరీక్షల నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, జాయింట్ కస్టోడియన్లు మరియు సెంటర్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మండల విద్యాశాఖాధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని పరీక్షా కేంద్రాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు.

గతంలో చోటుచేసుకున్న సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశ్నపత్రాల భద్రత, రవాణా, భద్రపరిచే విధానం, సమయపాలన వంటి అంశాల్లో ఎటువంటి లోపం ఉండకూడదని స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ని అమలు చేయడంతో పాటు, పోలీస్ శాఖ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని అన్నారు . కాపీచేసే చర్యలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు పరిశీలక బృందాలను నియమించాలని ఆదేశించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడ ఫర్నిచర్, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు రైటర్ సౌకర్యం, ర్యాంపులు తదితర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది విధిగా తమ ఐడీ కార్డులను ధరించాలని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఐడీ కార్డు లేకుండా ఎవరినీ పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించరాదని ఆదేశించారు . చీఫ్ సూపరింటెండెంట్లు ప్రభుత్వ నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధించబడినవని, నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్-మీట్‌లో జిల్లా పోలీసుల ఉత్తమ ప్రదర్శన




**19 పతకాలతో (06-గోల్డ్, -06 రజతం,07-కాంస్యం) సత్తా చాటిన జిల్లా పోలీస్ క్రీడాకారులు**

**క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ - :

గత వారం రోజులుగా సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 4వ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో జిల్లా పోలీసు క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి మొత్తం 19 పతకాలు (06-బంగారు, 06-రజత, 07-కాంస్య) సాధించి జిల్లాను ముందు వరుసలో నిలిపారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విజేతలకు పతకాలు అందజేసిన ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గెలుపోటములు సహజమని,విజేతలు జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేయాలని,ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.జిల్లాకు పతకాలు తీసుకువచ్చిన క్రీడాకారులందరిని ప్రత్యేకంగా అభినందించారు.టేబుల్ టెన్నిస్ ఓపెన్ సింగిల్స్ విభాగంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ రజత పతకాన్ని సాధించారు.45 సంవత్సరాల పైన బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ రజత పతకాన్ని సాధించారు.స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఇ.శ్రీనివాస్ నాయక్ బాడ్మింటన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు.పాల్వంచ సిఐ కే.సతీష్ టెన్నిస్ టీం విభాగంలో రజత పతకాన్ని సాధించారు.వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు టెన్నిస్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాదించారు.కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిసున్న బి.రత్నకుమారి నాలుగు పతకాలను సాధించినది.మహిళల బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం,ట్రేడిషనల్ యోగా విభాగంలో బంగారు పతకం,జిమ్నాస్టిక్స్ విభాగంలో రజతం,కళాత్మక యోగా విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ ప్రవీణ్ బ్యాడ్మింటన్ సింగిల్స్ లో బంగారు పతకం,మిక్సడ్ డబుల్స్ విభాగంలో రజత పతకాన్ని సాధించారు. జిల్లా ఏఆర్ విభాగంలో విధులు నిర్వర్తిసున్న మహిళా పోలీసు కానిస్టేబుల్ డి.సుష్మ 100 మీటర్లు,200 మీటర్లు పరుగు పందెం విభాగాలలో బంగారు పతకాలు సాధించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న బి.రజని ఖోఖో,రిథమిక్ యోగా విభాగాలలో 02 కాంస్య పతకాలు సాధించారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ వి.వంశీ 100 మీటర్లు,200 మీటర్ల పరుగు పందెం విభాగాలలో 02 కాంస్య పతకాలను సాధించారు. అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ నాగస్వరూప బ్యాడ్మింటన్ మిక్సడ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం,విమెన్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు.



# నాగర్ కర్నూల్ పసి పాప ప్రాణాలు తీసిన దోషులను ఉరి తీయాలి

**-రజక విద్యార్థి సంఘం అధ్యక్షులు దొంతిసారపు సంపత్**

చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్ )



నాగర్ కర్నూల్ జిల్లాలో కొమ్మర గ్రామంలో రజక కులస్థులను దేవాలయంలోకి ప్రవేశించకుండా అడ్డుకొని పసిపాప ప్రాణాలు తీసిన దోషులను బహిరంగంగా ఉరి తీయాలని తెలంగాణ రజక విద్యారి రాష్ట్ర అధ్యక్షలు దొంతిసారపు సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంఘటన జరిగి ఐదు రోజులు గడుస్తుంన్నా ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహారిస్తుంది తక్షణమే వారిపై చేర్యలు తీసుకోనియెడల ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రజలందరము కలిసి ఉద్యమం చేపడుతమని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో పైండ్ల శ్రీనివాస్ పెద్దెల్లి అనిల్ నల్లతిగాలా రాజేష్,బూతుకూరి శివ,సంబోదు సునీల్, మండలంలోని అన్ని గ్రామాల రజక సంగం అధ్యక్షులు పాల్గొన్నారు

# తాహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**అర్జీలు స్వీకరించిన తాహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ - :

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భద్రాచలం తాహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తాహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తన చాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖకు సంబందించిన అర్జీలు (06) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిష్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్థాయి అధికారులు ప్రజావాణి లో అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, విద్యుత్ శాఖ ఐకెపి, వైద్య శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్, మానసిక రోగి పై అత్యాచారం కేసులో శిక్ష ఖరారు

**వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ - :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్.సరిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.... బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామము కు చెందిన ఇడ్డీ రంగా తన ఫిర్యాదులో 2019 మార్చి 19 న బూర్గంపాడు పోలీసు వారికి ఇచ్చిన ఫిర్యాదులో తన తమ్ముడు ఇడి భాస్కర్ తన మరదలు అరుణలు మరణించిన కారణంగా వారి మైనర్ పిల్లలు కుమార్తె ,కుమారుడు తన వద్దనే ఉంచుకొని వారి మంచి చెడు చూసుకుంటూ ఉంటున్నారని, తన తమ్ముడి కూతురు మైనరు,మానసిక రోగి యని, తను 2019 మార్చి 19వ తేదీ తన ఇంటి నుండి నగదు,బంగారు ,తన సెల్ ఫోను తీసుకొని వెళ్ళినదని తన బంధువులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆమె ఆచూకీ దొరకలేదు.తదుపరి తన తమ్ముడి కుమారుడు రాత్రి సమయంలో ఆటోలో మైనరు బాలిక వెళ్ళిపోయినదని చెప్పగా ఆమె ఆచూకీ తెలుపమని బూర్గంపాడు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ నాగయ్య కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి పాల్వంచ డీఎస్పీ జి. మధుసూదన్ రావు దర్యాప్తులో తను మూడు వారాల గర్భవతి అని ఖమ్మం కోర్టు కు నివేదించగా అప్పటి మొదటి అదనపు జిల్లా జడ్జ్ (ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) వి .బాల భాస్కర్ 2019 జూన్ 11న ప్రెగ్నెన్సీని తీసివేయాలన్న అనుమతి ప్రకారము ఆ మైనర్ యొక్క ప్రెగ్నెన్సీను తీసివేశారు. దర్యాప్తులో సారపాక గాంధీనగర్ కు చెందిన నూనావత్ నవీన్ ఈ అత్యాచారానికి పాల్పడినాడని దర్యాప్తు ఆధారంగా అతనిపై అప్పటి పాల్వంచ డిఎస్పి కె.ఆర్.కె ప్రసాద్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించారు. కోర్టు లో వాదోపవాదాలు విన్న అనంతరం నూనావత్ నవీన్ పై నేరం రుజువు అయినది. కోర్టు తీర్పు సెక్షన్ 6 ఫోక్స్ యాక్ట్ ప్రకారం 2గా సం రాలు కఠిన కారాగార శిక్ష ,రు.5000/- జరిమానా,సెక్షన్ భారత శిక్షా స్మృతి 336(ఏ ) ప్రకారం 10 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష ,ఐదువేలు జరిమానా మొత్తం పదివేల రూపాయల జరిమాన చెల్లించని యెడల ఆరు నెలలు కఠినకారా గార శిక్షవిధిస్తూ, రెండు కటిన కారాగారా శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు. అప్పటి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ వీరభద్రం, ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి.ఎండి అక్రమ్ లు సహకరించారు

# జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 23 / అక్షరం న్యూస్ - :

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆనంద ఖని పాఠశాల నందు జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పోటీలలో సుమారు 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో 9వ తరగతి చదువుతున్న కే. వరుణ్ సాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగన్నాథపురం విద్యార్థి, ప్రథమ బహుమతిని సాధించారు. ఈ విద్యార్థికి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని బి. దుర్గా శైలజ గైడ్ టీచర్‌గా మార్గనిర్దేశనం చేశారు. ద్వితీయ బహుమతిని బి. ధనుష్, ఉన్నత పాఠశాల ఆనందఖని విద్యార్థి, తృతీయ బహుమతిని షేక్ నజీమా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భద్రాచలం విద్యార్థిని సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ, నిత్య జీవితంలో సైన్స్‌ను అన్వయించుకుంటూ జీవన విధానంలో భాగంగా మార్చుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ సంపత్ కుమార్, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు నాగరాజ్ శేఖర్, సైదులు, సతీష్, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు అమీరుద్దీన్, యశోద, అనురాధ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ఫిబ్రవరి 27న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి హాజరు కావాలి**
**పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం , ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్):**

పాలన అంశాల పట్ల అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లిలో అటవీ వస్తువులు విక్రయం కోసం ప్రత్యేకంగా మార్ట్ నిర్మాణానికి గ్రామీణ అభివృద్ధి శాఖ తరపున 10 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. నేలకొండపల్లి, ధంసలాపురం, వెంకటగిరి వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై రిపోర్టు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ భారతి, సాదా బైనామ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై రెగ్యులర్ రిపోర్ట్ అందించాలని, ప్రతి పి.ఓ.బి. దరఖాస్తు ఎవరి దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉంటు-ందో మానిటర్ చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ కోర్టు కేసులకు సకాలంలో కౌంటర్ ఫైల్ చేయాలని అన్నారు.వైరా, ఏదులాపురం మున్సిపాలిటీ- లలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు-కు స్థలం ఫైనల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యూఎల్బీ పరిధిలో పెండింగ్ పనులపై రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధించిన పనుల బిల్లులు త్వరగా తయారు చేసి క్లెయిమ్ చేయాలని అన్నారు.ఫిబ్రవరి 27 న జరిగే దిశ సమావేశానికి ప్రతి ఒక్క అధికారి సమాచారంతో అందుబాటు-లో ఉండాలని, స్త్రీ నిధి రుణాల రికవరీపై దృష్టి సారించాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**
**-మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షల నిర్వహణ**
**-98 పరీక్షా కేంద్రాలలో 16975 మంది విద్యార్థులు హాజరు**
**-పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం , ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్):**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో మన జిల్లాకు చెందిన 16975 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవుతున్నట్లు-, వీరి కోసం 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు.

ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మేర భద్రత ఏర్పాట్లు- కల్పించాలని అదనపు కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీ-ములు ఏర్పాటు- చేయాలని, ప్రతి ఫ్లయింగ్ స్క్వాడ్ లో డిప్యూటీ- తహసిల్దార్, ఎస్ఐ సభ్యులుగా ఉండాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు-కు సిబ్బంది వివరాలు అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయంలో ప్రతి పరీక్షా కేంద్రం చుట్టు-పక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపుకు సెక్యూరిటీ- ఏర్పాటు- చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటు-లో పెట్టాలని అన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సులు నడపాలని అదనపు కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీటి సరఫరాకు ఎటు-వంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు.ప్రశ్న పత్రాలను సమీప పోలీస్ స్టేషన్ నందు భద్రపరిచి పరీక్ష రోజు బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు సకాలంలో సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ వై. లక్ష్మీప్రసాద్, విద్యాశాఖ ఏడి చావా శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

**- విజేతలకు ట్రోఫీలు అందజేసిన డీవైఎస్‌ఓ సునీల్‌రెడ్డీ**
**- వివిధ జిల్లాల నుండీ పాల్గొన్న 800 మంది క్రీడాకారులు**
**- రీష్ట్ర స్థాయి బాల్ బ్యా-టె-మంటనీ పోటీ-ల్లో బాలుర విభాగంలో విజేత కామారెడ్డీ జట్టు**
**- బాలికల డబుల్స్ విభాగంలో విజేతగా నిలిచిన మెదక్ జట్టు**

**ఖమ్మం , ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్):**
సీఎం కప్ రెండో ఎడిషన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యా-టె-?మంటన్ పోటీ-లు ఘనంగా ముగిసాయి. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ- ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ- ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆర్చరీ, బాల్ బాడ్మింటన్ పోటీ-లు నిర్వహించడం జరిగింది. 5 రోజులపాటు- జరిగిన ఈ పోటీ-ల్లో రాష్ట్రములో 33 జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు 200 మంది కోచ్‌లు, మేనేజర్‌లు, ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, -ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, స్టేడియం సిబ్బంది ఈ క్రీడల్లో పాలుపంచుకున్నారు. ఖమ్మం బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారి సహకారంతో ఖమ్మం డివైఎస్‌ఓ తుంబూరు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో పోటీ-లు అట్టహాసంగా ముగిసాయి. ఈ పోటీ-లకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు, 200 మంది కోచ్ లు,మేనేజర్లు పాల్గొన్నారు. ఈ పోటీ-లకు క్రీడాకారులకు వసతి కల్పించిన బ్లూమింగ్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్‌రెడ్డికి , ప్రియదర్శిని కాలేజీ కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్‌కి అలాగే టిఎన్జీవో ఫంక్షన్ హాల్ వారికీ, బీపీఈడీ కాలేజీ వారికి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ- తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.
రాష్ట్ర స్థాయి బాల్ బ్యా-టె-?మంటన్ పోటీ-ల్లో బాలుర విభాగంలో కామారెడ్డి మొదటి బహుమతి, రంగారెడ్డి రెండో బహుమతి, మూడో బహుమతి కొమర భీమ్ ఆసిఫాబాద్, నాలుగవ బహుమతి సంగారెడ్డి, బాలికల విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి ఖమ్మం, మూడో బహుమతి నిజామాబాద్, నాలుగవ బహుమతి నల్గొండ విజేతలుగా నిలిచాయి. డబుల్స్ బాలుర విభాగంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ మొదటి బహుమతి, సంగారెడ్డి రెండో బహుమతి,మూడో బహుమతి నల్గొండ, నాలుగో బహుమతి రంగారెడ్డి, బాలికల డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి వరంగల్, మూడో బహుమతి ఖమ్మం, నాలుగో బహుమతి కొమరం భీమ్




ఆసిఫాబాద్ విజేతలుగా నిలిచాయి. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బాల్ బ్యా-టె-?మంటన్ అసోసియేషన్ అధక్షులు వేజళ్ల సురేష్, కార్యదర్శి బొంతు శ్రీనివాసరావ్, సీనియర్ క్రీడాకారుడు ఎన్వి రమణ, స్కూల్ గేమ్ కార్యదర్శి వై. రామారావు, క్రిస్టఫర్ బాబు, చీఫ్ రిఫరీ రామకృష్ణ, 10 మంది రెఫరీలు, నలుగురు చీఫ్ రెఫరీలు ఆర్. వెంకటరామకృష్ణ, శ్రీధర్, ప్రకాష్, రామకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, డివైఎస్‌ఓ సిబ్బంది, -ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది, వివిధ జిల్లాలనుంచి వచ్చినటు-వంటి కోచ్లు మేనేజర్లు, గ్రౌండ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బాల్ బ్యాట్మింటన్, ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ సంయుక్తంగా జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.







## ప్రాణాలు పోతున్నా స్పందించని ప్రభుత్వం

**- పెన్షనర్ బకాయిలను తక్షణం చెల్లించాలి.**
**- ఎస్జీపీఏటీ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు**
**- రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**




**ఖమ్మం , ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్):**
పెన్షనర్ల బకాయిలు చెల్లించక పోవడం, ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి హెల్త్ కార్డులను జారీ చేయకపోవడం తదితర కారణాలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ప్రాణాలు కోల్పోతున్నా ఈ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపీఏటి) అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు అన్నారు. పెన్షన్ బకాయిలు రాక ఒక ఖమ్మం జిల్లాలోనే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు-గా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. తొలి రోజు దీక్షల్లో 21 మంది పెన్షనర్లు దీక్షలో కూర్చోనగా పెద్ద సంఖ్యలో పెన్షనర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ 2024 మార్చి మాసం నుండి ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలు చెల్లించ లేదని ఇందులో కొందరికి పెన్షన్ సైతం రావడం లేదన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో పెన్షనర్లు మనో వేదనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పలుమార్లు వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ నెల 28న ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రూ.20వేల కోట్లు- కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్యానికి ముందే పెన్షన్ విధానం ప్రారంభమైందని దేశ చరిత్రలో పెన్షన్ బకాయిలు చెల్లించకుండా ఇంత కాలం ఏ ప్రభుత్వం లేదని రాజేంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వ్యాలిడేషన్ చట్టం పెన్షనర్ల ఉనికిని ప్రమాదంలోకి నెడుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇంత వరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని దీనితో సరైన వైద్య సాయం పొందలేక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. మెడికల్ అలవెన్స్ పెంపుదల చేయాలని అనేక దశాబ్దాల పాటు- పోరాడి సాధించుకున్న పెన్షనర్ హక్కులను కాపాడేవిధంగా చట్టాలు రూపొందించాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 25న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. 398 ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు- ఇవ్వాలని,
వెల్నెస్ సెంటర్లలో వసతులు కల్పించాలని, బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళనలు వివిధ రూపాల్లో కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపిచంద్,టిజివో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, తపస్ జిల్లా అధ్యక్షులు గంధ్ర వెంకటరమణారెడ్డి, వివిధ సంఘాల నేతలు రామారావు, రామకోటేశ్వరరావు, మనోహర్రాజు సంఘీభావం తెలిపారు. 82 సంవత్సరాల విశ్రాంత మండల విద్యాదికారి దుగ్గినేని శ్రీనివాసరావు ఈ దీక్షలకు ప్రత్యేకంగా హాజరై సంఘీభావం తెలపటం అందరినీ ఆకర్షించింది.

## నేడు మహిళా పెన్షనర్ల దీక్ష

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళా పెన్షనర్లు దీక్షల్లో పాల్గొననున్నట్లు- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు తెలిపారు. రెండవ రోజు దీక్షలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఖమ్మం పోలీసుల పతకాల పంట

**- 15 బంగారు, 8 రజిత, 16 కాంస్యాలతో మొత్తం 39 పతకాలు**
**- విజేతలను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**
**- జాతీయస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్ష**
**- ప్రతిభకు తగిన ప్రోత్సాహం ఉంటు-ందని హామీ**

**ఖమ్మం , ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్):**

రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన ఖమ్మం కమిషనరేట్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పతక విజేతలను ఒక్కొక్కరిని ప్రత్యేకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, పట్టు-దల, నిరంతర సాధనతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ఖమ్మం కమిషనరేట్ క్రీడాకారులు 15 బంగారు, 8 రజిత, 16 కాంస్య పతకాలతో మొత్తం 39 పతకాలను -కై-వసం చేసుకోవడం గర్వకారణమని కమిషనర్ అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జాతీయస్థాయి పోలీస్ క్రీడల్లోనూ ప్రతిభను కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే వారికి శాఖ తరపున పూర్తి ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐలు సురేష్, సాంబశివరావు, క్లూస్ టీ-ం ఇన్స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు. అధికారులు క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి భవిష్యత్ పోటీ-లకు మరింత కృషి చేయాలని సూచించారు.

## నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

**- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**

**ఖమ్మం , ఫిబ్రవరి 23 (అక్షరం న్యూస్):**



లీస్ జగిలాలు (పోలీస్ డాగ్స్) నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.
హైదరాబాదులోని ఐఐటీ-ఏ మొయినాబాద్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొంది ఖమ్మం పోలీస్ కమిషరెట్ కు కేటాయించబడిన పింకీ, రోక్సీ అనే రెండు పోలీస్ జగిలాలతో డాగ్ హ్యాండ్లర్ హ్యాండ్లర్ బి.రవి, టి. అచ్యుత్, కె.గౌతమ్ కుమార్
సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ కి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శిక్షణా సామర్థం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో పోలీస్ జగిలాలను వినియోగిస్తున్నారని తెలిపారు. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం,సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు- చేసిన ప్రత్యేక గదులను సరైన వసతులు ఏర్పాటు- చేసినట్లు- పేర్కొన్నారు.

# మౌలిక వసతులు కల్పించాలని

# జిహెచ్ఎంసి అధికారులకు వినతి పత్రం

- స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కరువాయా..!
- అధికారులు తక్షణమే కనీస వసతులు కల్పించాలి.
- అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్

శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 23

అంజయ్య నగర్ డివిజన్లో స్మశాన వాటిక, తాగునీటి, వీధిలైట్ల సమస్యల కొరకై డివిజన్ నాయకులతో కలిసి జిహెచ్ఎంసి అధికారులకు వినతి పత్రం సమర్పించిన ఆంజనేయులు సాగర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజయ్య నగర్ డివిజన్ లో కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల లేమి, శుభ్రత లోపం, లైటింగ్, రోడ్డు, నీటి సదుపాయం లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించి, స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరారు.






వేసవి కాలం ప్రారంభం కావడంతో తాగునీటి సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని, సిద్దిక్ నగర్, బంజారా బస్తి, పీజేఆర్ నగర్, రాజీవ్ నగర్, గుల్షన్ నగర్, బస్తీలలో నీటి కొరత లేకుండా అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి నిరంతర సరఫరా కల్పించాలని డిమాండ్ చేశారు.

**సమస్యలపై జిహెచ్ఎంసి అధికారులకు వివరిస్తున్న ఆంజనేయులు సాగర్**

ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణిలో సైబరాబాద్ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రజల మౌలిక అవసరాల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆంజనేయులు సాగర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు సంతోష్, రాము, శ్రీను, భాస్కర్ రెడ్డి, జీ నరసింహ, తిరుపతయ్య సాగర్, రామకృష్ణ, భీం సాగర్, రాజేందర్ రెడీ గారు, వీరేష్, విజేందర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మేయర్ డిప్యూటీ మేయర్‌ను కలిసిన 34వ డివిజన్ కార్పొరేటర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ నూతన మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లన్న ని సోమవారం 34వ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వప్న ప్రియా-భరత్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. రామగుండం పురపాలక అభివృద్ధి కోసం అన్నివేళల సహకరిస్తామని సప్త ప్రియ భరత్ గౌడ్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్దాం అని చెప్పారు.



# రైతుల కష్టాలను ప్రతిబింబించేలా గాయత్రి విద్యార్థుల ప్రదర్శన

- ఆకట్టుకున్న దేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ నృత్యరూపకం
- గాయత్రి విద్యానికేతన్ యొక్క ఆనందోత్సవ్ వేడుక

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్

గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్, పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో ఆనందోత్సవ్ కార్యక్రమం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని గాయత్రి విద్యాసంస్థల అధినేత అలంకి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనం చేసి వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమం ఆద్యంతం విద్యార్థినీ విద్యార్థుల అద్భుత నృత్య ప్రదర్శనలతో అట్టహాసంగా సాగింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ప్రేక్షకులు సుమారుగా 4000 పైచిలుకు హాజరై కార్యక్రమాన్ని ఆస్వాదించి పిల్లలను ఆశీర్వదించారు. ఈవిద్యా సంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన వివిధ అకాడమిక్ మరియు సహపాఠ్య కార్యక్రమాలను దృశ్యరూపంలో ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ 19వ సంవత్సరంలోకి అడిగిడుతున్న గాయత్రి విద్యానికేతన్ పోషకుల శ్రేయోభిలాషుల మిత్రుల యొక్క సహాయ సహకారం మరియు ఆధార అభిమానలతో సాధ్యమైంది అని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కరెస్పాండెంట్ రజనీ దేవి మేడం విద్యార్థులు జీవితంలో సానుకూల దృక్పథం అలవాటు చేసుకుని నిరుత్సాహానికి లోనుకాకుండా ఉత్సాహంగా ముందుకు సాగాలని సూచించారు. కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని ఆమె ప్రేరణాత్మక సందేశం అందించారు. 9వ తరగతి విద్యార్థులు ఆలపించిన స్వాగత గీతం, 8వ తరగతి విద్యార్థుల కాళీమాత నృత్యం, 5వ తరగతి విద్యార్థుల భయంకొలిపే నృత్యం, రైతుల కష్టాలను ప్రతిబింబించే ప్రదర్శన, "ఆపరేషన్ సింధూర్" అంశంపై రూపొందించిన నృత్యరూపకం మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ప్రాథమిక విభాగం విద్యార్థుల తల్లులు కూడా నృత్య ప్రదర్శనలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు గాయత్రి విద్యానికేతన్‌లో చేరిన తర్వాత వారి విద్యా ప్రగతి, వ్యక్తిత్వ వికాసం ఎలా అభివృద్ధి చెందిందో తమ మాటల్లో వివరించడం అందరినీ ప్రేరేపించింది. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం ఆద్యంతం ఆనందోత్సాహభరిత వాతావరణంలో వైభవంగా కొనసాగింది.



## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ కి టిఎన్జీఓ సంఘం నేతల ఘన సన్మానం



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్యను టీఎన్జీఓ సంఘ భాద్యులు మర్యాద పూర్వకంగా కలిసి గజ మాల మరియు శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నూగిళ్ళ మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో పారదర్శకంగా అందివ్వాలని మరియు ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపే టీఎన్జీఓ సంఘానికి బాసటనివ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ సందర్భంగా టిఎన్జీఓ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు ఉద్యోగ సంఘాల జేఏసి చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ నిత్యం ప్రజలలో మమేకమై ఉండే వ్యక్తి మున్సిపాలిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం నగర అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, కష్టపడి భాధ్యతగా పనిచేసే ఉద్యోగులు పెద్దపల్లి జిల్లాలో ఉన్నందుకు పెద్దపల్లి జిల్లా ఇంత అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో మరింత మెరుగైన అభివృద్ధి కోసం ఉద్యోగులు అనుక్షణం ముందుంటారని ఉద్యోగుల తరఫున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎడ్ల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, మనోహర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అరుణ్, శ్రీనివాస్, మధుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర గ్రామంలో పసికందు హత్య దుర్మార్గులను ఉరితీయాలి

- పెద్దపల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య
- విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్ కుమార్

:రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతరలో దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబాన్ని భాషలాడుతూ, విచక్షణ రహితంగా కొట్టి లోకం చూడని చిన్న పసికందును చంపిన అగ్రకుల అహంకార దుర్మార్గ చర్యను ఖండిస్తూ, రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీలో పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య మాట్లాడారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబంపై దాడి హత్యను ఖండిస్తున్నామని అన్నారు. అలగే కుల వివక్షత చూపుతూ, విచక్షణ రహితంగా కుటుంబాన్ని కొట్టి గుల్లో నుంచి నెట్టేసి అవమానించడమే కాకుండా ఆడబిడ్డ చేతుల్లో ఉన్న చిన్న పసికందును కనీసం లోకం చూడని పసిబిడ్డ అని చూడకుండా మానవత్వం మరిచి అగ్రకుల అహంకారంతో దుర్మార్గంగా కాలుతో తన్ని చంపిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా రజక సంఘం విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్, పెద్దపెల్లి జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, సంయుక్త కొత్తపెల్లి రాయమల్లు, రామగిరి మండల అధ్యక్షులు ధర్మల రాజయ్య, సెంటినరీ కాలనీ రజక సంఘం అధ్యక్షులు పున్నం సమ్మయ్య, కార్యదర్శి బండి మొండయ్య, రత్నాపూర్ వార్డ్ మెంబర్ పున్నం మనితేజ, అల్వాల రాజు, కొల్లూరి రాములు, కొదురుపాక భీమయ్య, దురిశెట్టి రవి, ధర్మల భూమయ్య, ధర్మల శీను, బండి ఓదెలు, దురిశెట్టి విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## బైక్ ను డీకొన్న గుర్తు తెలియని వాహనం

- యువకునికి తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతు మృతి






రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -23(అక్షరం న్యూస్ )

ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనము డీకొన్న ఘటనలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామం లో చోటు చేసుకుందినామపూర్ గ్రామానికి చెందిన బొమ్మెన లలిత ఎల్లం ల కుమారుడు.చందు (21)ఆదివారం రాత్రి గూడెం గ్రామంనుండి అవునుర్ గ్రామానికి ద్విచక్ర వాహనము పైన వెళుతున్న క్రమంలో సమీపంలో గుర్తు తెలియని వాహనం డికొట్టడం తో తీవ్ర గాయల తో రహదారి పైన పడి ఉండడం తో స్థానికులు క్షేత్ర గాత్రున్ని. సిద్దిపేట లోని ఒక ప్రయివేట్ ఆసుపత్రి కి తరలించారు. చికిత్స పొందుతూన్న చందు సోమవారం మధ్యాహ్నం మృతి చెందడం తో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒక్కగాని ఒక్క కొడుకు మృతి చెందడం తో తల్లితండ్రుల శోకం కలచివేసిందిఘటన స్థలాన్ని స్థానిక పోలీసులు పరిశీలించారు.ఏ ఎస్ ఐ అబ్దుల్ ఘని మృతుని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టామని తెలిపారు

## సింగరేణి ఆర్జిటు సిహెచ్‌పీ

# అధికారులను సన్మానించిన లక్ష్మీపురం కార్పొరేటర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వీర్లపల్లి, లక్ష్మిపురం గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఈరోజు సీహెచ్ పీ ఆర్ జి టు కార్యాలయంలో సింగరేణి అధికారులను నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ కొక్కిరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు చెందిన సీహెచ్‌పీ డిప్యూటీ జనరల్ మేనేజర్ బాలాజీ రావు, సివిల్ విభాగానికి చెందిన రంమోహన్, ఏరియా ఇంజనీర్ సృజన్ మెహెర్‌లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వీర్లపల్లి గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను సింగరేణి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రహదారి మరమ్మతులు,





కాలువల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు శ్రద్ధగా విని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సింగరేణి అధికారులు గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో సమన్వయంతో ముందుకు సాగాలని కార్పొరేటర్ కందుల సతీష్ స్వరూప గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద అరైవ్ అలైవ్'

# రెండవ ఫేజ్ రహదారి భద్రతా కార్యక్రమం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్' (ూతీతీఱజవ ూశ్రీఱజవ) రహదారి భద్రతా కార్యక్రమం రెండవ ఫేజ్ లో భాగంగా సోమవారం బసంతనగర్ టోల్‌గేట్ వద్ద భారీ వాహన డ్రైవర్ల కు రహదారి ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు మరియు క్రమశిక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వాహనాల కారణంగా సంభవించే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, డ్రైవర్లలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అ ల ఎా ట్ల న ం పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యంగా లేన్ క్రమశిక్షణ లో భాగంగా భారీ మరియు నెమ్మదిగా నడిచే వాహనాలు ఎల్లప్పుడూ రహదారికి ఎడమ వైపు లేన్‌లోనే ప్రయాణించాలి. లేన్‌లను క్రమబద్ధంగా పాటించడం ద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగడమే కాకుండా ప్రమాదాలను తగ్గించవచ్చని





తెలపడం జరిగింది అదేవిదంగా లిఓవర్‌టేకింగ్ నిబంధనలులి వాహనాలను అధిగమించేటప్పుడు కేవలం కుడి వైపు నుండి మాత్రమే ఓవర్‌టేకింగ్ చేయాలని, ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధనలకు విరుద్ధం మాత్రమే కాకుండా అత్యంత ప్రమాదకరమని, ముందున్న వాహనాన్ని దాటే ముందు తగినంత దూరం, భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరిగింది. రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను, ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని డ్రైవర్లకు వివరించారు. ట్రాఫిక్ పోలీసులు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ, రహదారులపై భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ రాజా వర్ధన్, లారీ డ్రైవర్స్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో గెలిచిన పోలీస్

# క్రీడాకారులు--పోలీస్ కమిషనర్ అభినందనలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. లి

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో హోరాహోరీగా జరిగాయి. . ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై, పతకాలు సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను అభినందించారు. క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహకారం అందించబడుతుందని



తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో విజయం సాధించడం క్రమశిక్షణ, సమన్వయం మరియు నిరంతర సాధన వల్లే సాధ్యమని పేర్కొంటూ, శాఖ తరఫున క్రీడాకారులకు అన్ని విధాల మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు. 4వ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మీట్-2026లో కాళేశ్వరం జోన్ నుండి 150 మంది పాల్గొనగా, అందులో 30 మంది క్రీడాకారులు 23 పతకాలు సాధించారు. అందులో బంగారు పతకాలు --7, వెండి పతకాలు --8, కాంస్య పతకాలు --8 ఉన్నాయి. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 15 మంది క్రీడాకారులు, ములుగు జిల్లా నుండి 5 మంది, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 6 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 4 మంది పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్‌ఐలు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యకు టీఎన్జీవోస్ ఘన సత్కారం



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నూగిళ్ల మల్లయ్యను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ వారి మిత్రబృందంతో కలిసి మర్యాదపూర్వక..గా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్యకు భారీ గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో చైర్మన్ మల్లయ్యకు టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో ఎల్లవేళలా సంపూర్ణ సహకారం అందిస్తామని బొంకూరి శంకర్ హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. సత్కారానికి స్పందించిన చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, త్రాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో టీఎన్జీవోస్ సూచనలు, సహకారాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించేందుకు కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## పసికందు ప్రాణం తీసిన కుల వివక్ష

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్

నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామంలో అగ్రవర్ణాల అహంకారానికి ఒక రజక కుటుంబానికి చెందిన రెండేళ్ల పసికందు బలికావడం అత్యంత హేయమైన చర్య అని, దీనిని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. బాదిత కుంటుబానికి మద్దతుగా సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ కేవలం వంద రూపాయల టికెట్ కొనలేమని చెప్పినందుకు స్థానిక కాంగ్రెస్ సర్పంచ్ మరియు మరికొందరు అగ్రవర్ణ వ్యక్తులు ఒక బీసీ కుటుంబంపై కులం పేరుతో దూషిస్తూ దాడికి తెగబడ్డారని, ఈ క్రమంలో ఒక మహిళ బట్టలు చింపివేయడమే కాకుండా రెండేళ్ల చిన్నారిని కాళ్లతో తొక్కడం వల్ల ఆ పసికందు ప్రాణాలు కోల్పోవడం గుండె తరుక్కుపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి ఘోరం జరిగినా పోలీసులు బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, పసిబిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులపైనే అక్రమ కేసులు నమోదు చేయడం మరియు నిందితులపై ఇప్పటివరకు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయకపోవడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. తక్షణమే నిందితులపై హత్య కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని, నిందితులకు కొమ్ముకాస్తున్న పోలీసు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హైకోర్టు జోక్యం చేసుకుని జుడిషియల్ విచారణ జరిపించాలని, బాధితులకు న్యాయం జరగని పక్షంలో ప్రతి గ్రామం మరియు జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని ఉష హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, బీసీ జేఏసీ నాయకులు నల్లవెల్లి శంకర్, కొండిసతీష్, అలువాల రాజేందర్, బీసీ జేఏసీ మహిళ అధ్యక్షురాలు సిరవైన స్వప్న, కొమరయ్య, రవి, సాగర్, రాహుల్, రవి, శ్రీను, శ్రావణ్, శ్రీనివాస్, ఆముదాల అరుణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచులు వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 23, అక్షరం న్యూస్.

వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల పరిధిలో రెండవ బ్యాచ్ 13 గ్రామాల ఉప సర్పంచులు వార్డు సభ్యులకు కనుకుల రైతు వేదికలో సోమవారం రోజు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలనలో వార్డు సభ్యుల పాత్ర చాలా కీలకమని గ్రామాల అభివృద్ధి కొరకు చేపట్టవలసిన పనులు ,వార్డు సభ్యుల పాత్ర, పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుకొని గ్రామసభలకు హాజరై గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని, గ్రామాలలో అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలోని ప్రతి పేదవారికి అందేలా చూడవలసిన బాధ్యత వార్డు సభ్యులకు ఉందని వివరించారు. వార్డు సభ్యులు శిక్షణా కార్యక్రమంలో వివరించే ప్రతి విషయాన్ని గ్రహించి గ్రామాలలో ఆచరించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కనుకుల గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి కర్రె కవిత మండల పంచాయతీ అధికారి మౌనిక, శిక్షకులు రణధీర్, సురేష్, సాగర్, వేణు లతో పాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పరమర్శ



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 22(అక్షరం న్యూస్)

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సింగరేణి విశ్రాంతి ఉద్యోగి ఓదెల సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ చిన్న నాన్న కనికి రెడ్డి బాపు గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మృతడి స్వగృహానికి సోమవారం వచ్చి మృతి చెందిన బాపు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచిన మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ తన వెంట గోపరపల్లి సర్పంచ్ రవి తో పాటు గ్రామ శాఖ అధ్యక్షుడు పోలోజు రమేష్ ఉన్నారు

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -22(అక్షరం న్యూస్ )

. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సచివాలయ ముట్టడికి ఆశా వర్కర్లు పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌కు వెళ్లకుండా ముస్తాబాద్ మండల ఆశా వర్కర్లను ను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆశా వర్కర్ లను ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ కనీస వేతనం అందజేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. తక్కువ పారితోషికంతో ఎక్కువ పని చేయించుకోవడం అన్యాయమని, ఆశ వర్కర్లకు తక్షణమే గౌరవప్రదమైన కనీస వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు

## సాగు నీటి విడుదల కోసం నీటి పారుదల శాఖ అధికారిని కలసిన సర్పంచ్‌లు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -22(అక్షరం న్యూస్ )

సాగునీటి కొరత కారణంగా ఎండిపోతున్న పంటలను కాపాడటానికి, కాల్వలకు నీటిని విడుదల చేయాలని కోరుతూ సంబంధిత నీటిపారుదల శాఖ ఎస్ ఈ ని ముస్తాబాద్ మండలం చీకోడ్, మద్ది కుంట, మొఱ్ఱయి పల్లి సర్పంచ్ లు బొమ్మెన ఆంజనేయులు, దొనుకుల రాజమల్లవ్వ- కరుణాకర్, మెంగాని శ్రీనివాస్ లు, చీకోడ్ ఉప సర్పంచ్ అస రంజిత్ లు ఎస్ ఈ ని కలసి విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించారాని ఐదు ఆరు రోజులలో పూర్తి స్థాయిలో నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారాని తెలిపారు


## 25న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 23: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 25న (బుధవారం) ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం మందు జరిగే ధర్నా కార్య క్రమానికి గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్ కోరారు. ఈ మేరకు మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లుకు సోమవారం గ్రామ పం చాయతీ కార్మికులు ధర్నా నోటీసు పత్రంను అందజేశారు. కార్యక్రమంలో రాజ్ కుమార్, హజ్మత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

- గతంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకమే కల్యాణలక్ష్మి.
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు.




సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 23, అక్షరం న్యూస్.

ఎలిగేడు మండలం,శివపల్లి గ్రామంలో సోమవారం రోజు ఎమ్మెల్యే నివాసంలో ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ 2013 - 14 సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకాన్ని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కొనసాగించిందే కానీ ఈ పథకం వారిది కాదని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందించారని తెలిపారు. ఎలిగేడు మండలంలో 12 సర్పంచ్ లు ఉంటే 11 కాంగ్రెస్ సర్పంచ్లు గెలిచారని పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో 13 కాంగ్రెస్ రెబల్ తో కలిపి పెద్దపల్లిలో 31 మంది అభ్యర్థులు రెబల్ తో సహా గెలుపొందారని వివరించారు.అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేవిధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మండల పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యకు జన్నారం ఫైర్ ఆఫీసర్ శుభాకాంక్షలు



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్ ;

పెద్దపల్లి మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్యను జన్నారం ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జన్నారం ఫైర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ మాట్లాడుతూ, తన తండ్రి దేవనంది ధర్మయ్యను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మంచి పరిపాలన అందించాలని నూతన చైర్మన్ నూగిళ్ల మల్లయ్యకు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేసి పెద్దపల్లి పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు.దీనికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, తనను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన జన్నారం ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

## లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన కాంగ్రెస్ శ్రేణులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -22(అక్షరం న్యూస్ )

పాలకులం కాదు సేవకులం అంటూ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులనుముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కులు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారుప్రజా పాలనలో బాగంగా ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్నారు అన్నారుబిపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుంది అన్నారుఇంటికి వచ్చి మరి చెక్కులు అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ విజయ్ రెడ్డి వార్డు సభ్యులు రంజాన్ నరేష్, తాళ్ళపల్లి శ్రీనివాసగౌడ్,నాయకులు మిడిదొడ్డి భాను మహేందర్ రెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అరైవ్ అలైవ్' -- రెండవ ఫేజ్ రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్;

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్' (ూతీతీఱఙవ ూశ్రీఱఙవ) రహదారి భద్రతా కార్యక్రమం రెండవ ఫేజ్ లో భాగంగా ఈ రోజు బసంతనగర్ టోల్‌గేట్ వద్ద భారీ వాహన డ్రైవర్ల కు రహదారి ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు మరియు క్రమశిక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భారీ వాహనాల కారణంగా సంభవించే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, డ్రైవర్లలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యంగా లేన్ క్రమశిక్షణ లో భాగంగా భారీ మరియు నెమ్మదిగా నడిచే వాహనాలు ఎల్లప్పుడూ రహదారికి ఎడమ వైపు లేన్‌లోనే ప్రయాణించాలి. లేన్‌లను క్రమబద్ధంగా పాటించడం ద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగడమే కాకుండా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలపడం జరిగింది అదేవిదంగా లిఓవర్‌టేకింగ్ నిబంధనలులి వాహనాలను అధిగమించేటప్పుడు కేవలం కుడి వైపు నుండి మాత్రమే ఓవర్‌టేకింగ్ చేయాలని, ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధనలకు విరుద్ధం మాత్రమే కాకుండా అత్యంత ప్రమాదకరమని, ముందున్న వాహనాన్ని దాటే ముందు తగినంత దూరం, భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరిగింది. రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను, ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని డ్రైవర్లకు వివరించారు. ట్రాఫిక్ పోలీసులు భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తూ, రహదారులపై భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీఐ అనిల్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఐ రాజా వర్ధన్, లారీ డ్రైవర్స్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ సత్కారం



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్యను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ తమ మిత్ర బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను భారీ గజమాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బొంకూరి శంకర్ మాట్లాడుతూ, పెద్దపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో ఎల్లవేళలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో చైర్మన్‌కు తమ సంఘం భుజం తట్టేలా నిలుస్తుందని పేర్కొన్నారు.దీనికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, టీఎన్జీవోస్ సంఘం ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అందరి సహకారంతో పెద్దపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామ, విద్య అభివృద్ధికి చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- హిందూస్తాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టె పనులపై ఎం. ఓ.యూ కుదుర్చుకున్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి , ప్రతినిధి ఫిబ్రవరి– 23 అక్షరం న్యూస్;

సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామీణ అభివృద్ధి, విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల క్రింద చేపట్టాల్సిన పనులపై ఎం. ఓ.యూ కుదుర్చుకున్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హిందుస్థాన్ కోకో కోలా కంపెనీ వారు జిల్లా లో వివిధ ప్రాంతాలలో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టాల్సిన పనుల గురించి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా బలమైన పరిపాలనతో పాటు సమాజ కేంద్రిత చర్యల ద్వారా ముందుకు సాగుతోంది. పెద్దపల్లి జిల్లాలో మా ప్రధాన ప్రాధాన్యత గ్రామీణ మౌలిక వసతులను దృఢపరచడం, ప్రజా సంస్థలను బలోపేతం చేయడం మరియు స్థానిక వ్యాపారవేత్తలకు అవకాశాలు కల్పించడం. మహిళా సాధికారత, ఉమెన్డ యూత్ స్కిల్ డెవలప్మెంట్ ఈ భాగస్వామ్యం ద్వారా విశ్వసనీయ కార్పొరేట్ భాగస్వామ్యాన్ని వినియోగించి, నీటి భద్రత, విద్య మరియు మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి కార్యక్రమాల వంటి జిల్లా ప్రాధాన్య అంశాలను ముందుకు తీసుకెళ్లడానికి మాకు సహకారం లభిస్తోంది. ప్రాజెక్ట్ నాఇ×చీజు కింద హెచ్సీసీబీ (ఎజజదీ) యొక్క సమగ్ర విద్యాభివృద్ధి గ్రామీణ అభివృద్ధి



పనులకు అధిక ప్రాధాన్యత కల్పించమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముకుంద్ త్రివేది క్లస్టర్,జూ= హెడ్ శ్వేత పునీత,ప్రజా వ్యవహారాల మేనేజర్ తెలంగాణ కె. కృష్ణ, డీఎంఓ పెద్దపల్లి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారూ.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి– 23 అక్షరం న్యూస్;

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె. అరుణ శ్రీ, డి. వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . జిల్లాలో జనరల్, వోకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని, వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని, పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు, స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని, పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డిఓలు గంగయ్య, సురేష్,ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత అధికారులు, చీఫ్ సూపరెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

జనగామజిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)ఫిబ్రవరి 23:

సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ లో ని పద్మావతి గార్డెన్ లో ఈ నెల 24న (మంగళవారం) ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమానికి బంజారాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తహసీల్దార్ పణికిశోర్ కోరారు.

## పెద్దపల్లి ఏసీపీ, సీఐ, ఎస్సైలను కలిసిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్,;

పెద్దపల్లి మున్సిపాలిటీ నూతన చైర్మన్గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య శుక్రవారం పెద్దపల్లిలోని ఏసీపీ కార్యాలయాన్ని మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావులను కలుసుకున్నారు.చైర్మన్గా ఎన్నికైన అనంతరం తొలిసారి ఏసీపీ కార్యాలయానికి వచ్చిన మల్లయ్యకు ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావులు పూల బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేపట్టే చర్యలకు మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మంచి పరిపాలన అందించాలని చైర్మన్ నూగిళ్ల మల్లయ్యను కోరారు.దీనికి స్పందించిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, పెద్దపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పోలీస్ శాఖతో సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఏసీపీతో పాటు పోలీస్ అధికారులు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ తమ వంతు సహకారం అందించాలని ఆయన అభ్యర్థించారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 23 అక్షరం న్యూస్;

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణులి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వర్ నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి. పైడయ్య, తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని, వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ లో ఉచిత వైద్య శిబిరం



జనగామజిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) ఫిబ్రవరి 23:

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో కార్పోరేట్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని సర్పంచ్ పోకల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో హైదరాబాద్ కు చెందిన మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను సర్పంచ్ పోకల శ్రీనివాస్ ప్రారంభించార శిబిరంలో 110 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఎంపిక చేశారు. శస్త్ర చికిత్సలకు ఎంపికయిన వారిని ఈ నెల 25న ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి. హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లి అన్ని రకాల టెస్టులతో పాటు స్కానింగ్, శస్త్ర చికిత్సలు ఉచితంగా చేసి ఇంటికి పంపించన ఉన్నారు. కర్యక్రమంలో డాక్టర్లు జయ దీపిక, రుతుజా, ప్రత్యూష, క్యాంపు ఇన్చార్జ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## మండలం లో చిరు జల్లులు...చల్లబడిన వాతావరణం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి –22(అక్షరం న్యూస్ )

ఎండలతో అల్లాడుతున్న ముస్తాబాద్ మండల ప్రజలకు ఉపశమనం లభించింది. ఇవాళ మధ్యాహ్నం వరకు ఎండలు మండిపోగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది

మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో చిరు జల్లులతో కూడిన వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతం లో ఒక్క సారిగా ఆకాశంలో దట్టమైన మేఘాలు అలుముకోవడం తో అకస్మాత్తుగా వాతావరణం మారిపోయి ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసాయి.అకస్మాత్తుగా వాన పడటంతో ప్రజలు తడిసిపోకుండా పరుగులు తీశారునైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురుస్తాయి అని వాతావరణ శాఖ తెలిపింది ఐతే ఈ ఏడాది ముందుగానే ఎండాకాలం వచ్చేసింది. సాధారణంగా మార్చి మట్నదటి వారంలో ఎండల తీవ్రత పెరుగుతుంది. దానికి భిన్నంగా ఈసారి ఫిబ్రవరి రెండో వారంలోనే భానుడి భగభగలు మట్నదలయ్యాయి. చిరు జల్లుల తో కొంత ఉపశమనం లభించింది

# తిరుమలలో నాకాబందీ


### విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు

### ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో సోదాలు


తిరుమల,ఫిబ్రవరి23 తిరుమలలో యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో బాలాజీ నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయి నాఖాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్ శాఖ, టీటీడీ రెవెన్యూ, రెవెన్యూ శాఖ, బిడి టీమ్స్, ఎక్సైజ్ శాఖ, హెల్త్ శాఖలకు చెందిన సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 6 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బాలాజీ నగర్ ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా టీటీడీ కేటాయించిన నివాసాల్లో అనుమతిపొందిన వ్యక్తులే ఉంటున్నారా లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా నివసిస్తున్నారా అనే కోణంలో పరిశీలన చేపట్టబడింది. ప్రతి విభాగం వారు తమ తమ శాఖలకు సంబంధించిన అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ నాఖాబందీ కార్యక్రమంలో మొత్తం 820 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన గుర్తింపు కార్డులు లేని 16 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే గుర్తింపు పత్రాలు లేని 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు స్థానికులతో సమావేశమై, తమ ఇళ్లను అపరిచిత వ్యక్తులకు బాడుగకు ఇవ్వవద్దని, సరైన గుర్తింపు లేకుండా ఎవరినీ పనులకు నియమించవద్దని సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించరాదని స్పష్టం చేశారు. స్థానిక నివాసులు ఈ నాఖాబందీ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకారం అందించగా, తిరుమలలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో ఈ తనిఖీలు చేపట్టారు.

# వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

### గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి23 యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు.భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !



హైదరాబాద్, ఫిబ్రవరి 23 మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మర్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాస్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, జైల్లో వేస్తోనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియన్స్ వీసా గడువ ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

- సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం
- మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి
- అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల

వాషింగ్టన్,ఫిబ్రవరి23 దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ

భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ పక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ పక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

# జంటజలాశయాల్లో కాలుష్యంపై విచారణ


హైదరాబాద్,ఫిబ్రవరి23 హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల కాలుష్యంపై హైకోర్టులో విచారణ జరిగింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. జలాశయాల్లో మురుగు, పరిశ్రమల వ్యర్థాలు చేరి.. నీళ్లు కలుషితమవుతున్నాయంటూ వార్తాపత్రికలో వచ్చిన కథనాన్ని సుమోటోగా తీసుకున్న సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. తాగునీటి జలాశయాల్లో వ్యర్థాలు చేరడంపై ఉన్నత న్యాయస్థానం జలమండలిని ప్రశ్నించింది. జలమండలి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, నీటిపారుదల శాఖ, జీహెచ్‌ఎంసీని ప్రతివాదులుగా చేర్చింది. జంట జలాశయాల నిర్వహణపై 4 వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# హౌజింగ్ బోర్డు భూములకు రెక్కలు

హైదరాబాద్,ఫిబ్రవరి23 హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న హౌసింగ్ బోర్డు భూములు అధిక ధరలు పలికాయి. గచ్చిబౌలి, ఖౌరంపేట్, బాలాజీ నగర్, చింతల్ తదితర ప్రాంతాల్లోని మొత్తం 14 స్థలాలను బహిరంగ వేలం వేశారు. వీటిలో గచ్చిబౌలిలోని భూమి చదరపు గజం రూ.1.76 లక్షలు, కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో చదరపు గజం రూ.1.64 లక్షలు పలికింది. బహిరంగ వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.34.27 కోట్ల ఆదాయం సమకూరింది. కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ వేలంలో 50 మంది బిడ్డర్లు పాల్గొన్నారు.

# టీమిండియా ఓటమికి ఆ రెండు తప్పిదాలే కారణం..

### టీమిండియాపై మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ ఫైర్



దక్షిణాఫ్రికాతో జరిగిన సూపర్ 8 పోరులో భారత్ 76 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమి భారత సెమీఫైనల్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చడమే కాకుండా, జట్టు ఎంపిక, బ్యాటింగ్ క్రమంపై తీవ్ర విమర్శలకు దారితీసింది. అశ్విన్ తన విశ్లేషణలో ప్రధానంగా అక్షర్ పటేల్‌ను జట్టు నుండి తొలగించడం, రింకూ సింగ్‌ను 8వ నంబర్‌లో బ్యాటింగ్‌కు పంపడం అనేవి జట్టు సమతూకాన్ని దెబ్బతీశాయని పేర్కొన్నారు.జట్టు యాజమాన్యం మ్యాచ్-అప్‌ల పేరుతో అక్షర్ పటేల్‌ను పక్కన పెట్టి వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవడాన్ని అశ్విన్ తప్పుబట్టారు. ఐపీఎల్ వంటి సుదీర్ఘ టోర్నీలలో మ్యాచ్-అప్‌లు పని చేస్తాయని, కానీ ప్రపంచకప్ వంటి ఐసీసీ టోర్నీలలో జట్టు స్థిరత్వం చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. టీ20 క్రికెట్‌లో అక్షర్ పటేల్ టీమ్ ఇండియాకు 'మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్'అని, గత ప్రపంచకప్‌లో కూడా దక్షిణాఫ్రికాపై ఒత్తిడిలో ఆయన అద్భుత ప్రదర్శన చేశారని అశ్విన్ గుర్తు చేశారు.సమతూకం దెబ్బతింది: అక్షర్ లేకపోవడం వల్ల మిడిల్ ఓవర్లలో జట్టుకు ఉండాల్సిన ఎడమచేతి వాటం బ్యాటింగ్ బలం తగ్గిందని, ఇది దక్షిణాఫ్రికా స్పిన్నర్ల ఆధిపత్యం చెలాయించేలా చేసిందని ఆయన విశ్లేషించారు. మరో ముఖ్యమైన తప్పిదం రింకూ సింగ్‌ను 8వ స్థానంలో బ్యాటింగ్‌కు పంపడం అని అశ్విన్ అన్నారు. ఫినిషర్‌గా పేరున్న రింకూకు తగినన్ని ఓవర్లు లభించకపోవడం వల్ల భారత బ్యాటింగ్ భారీ స్కోరును సాధించలేకపోయిందని లేదా లక్ష్య ఛేదనలో వెనుకబడిందని ఆయన పేర్కొన్నారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో నిరంతరం మార్పులు చేయడం వల్ల ఆటగాళ్ళలో అభద్రతాభావం ఏర్పడుతుందని, అది వారి సహజ సిద్ధమైన ఆటను దెబ్బతీస్తుందని అశ్విన్ హెచ్చరించారు.బ్యాటర్ల టెక్నిక్ గురించి కూడా అశ్విన్ ఘాటుగా స్పందించారు. భారత బ్యాటర్లు స్పిన్‌ను ఎదుర్కోవడంలో ప్రపంచంలోనే అత్యంత బలహీనంగా తయారయ్యారని ఆయన వ్యాఖ్యానించారు. డిఫెన్స్ లేకపోవడం: భారత బ్యాటర్లు తమ డిఫెన్స్‌పై నమ్మకం ఉంచకుండా కేవలం భారీ షాట్లపైనే ఆధారపడుతున్నారని, ఇది తిరిగే పిచ్‌లపై ప్రమాదకరమని అన్నారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్లు వికెట్లు తీస్తుంటే మన బ్యాటర్లు స్వీప్ లేదా రివర్స్ స్వీప్ షాట్లను ఆడలేకపోయారని, ఇది వారి సాంకేతిక లోపాలను ఎత్తిచూపుతోందని విమర్శించారు. మొత్తంగా, దక్షిణాఫ్రికా జట్టు సరైన ప్రణాళికలతో వచ్చి భారత్‌ను చిత్తు చేసిందని, టీమ్ ఇండియా మాత్రం వ్యూహాత్మక గందరగోళంతో ఓటమిని కొనితెచ్చుకుందని అశ్విన్ తన రివ్యూలో కుండబద్దలు కొట్టారు.

## వాంఖడేలో హిట్మేయర్ ఊచకత..



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్--8 దశలో వెస్టిండీస్ జింబాబ్వే మధ్య జరుగుతున్న కీలక మ్యాచ్ క్రికెట్ అభిమానులను ఉత్కంఠకు గురిచేస్తోంది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ షిమ్రాన్ హెట్‌మైయర్ కేవలం 19 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసి స్టేడియాన్ని ఉర్రూతలూగించాడు. అతడి మెరుపు ఇన్నింగ్స్‌తో వెస్టిండీస్ స్కోర్ బోర్డు వేగంగా దూసుకెళ్తోంది. టాస్ గెలిచిన జింబాబ్వే ముందుగా బౌలింగ్ ఎంచుకోగా, వెస్టిండీస్ బ్యాటింగ్ ప్రారంభించింది. పవర్‌ప్లేలో కొంత ఒత్తిడి ఎదురైనా, మిడిల్ ఓవర్లలో హెట్‌మైయర్ క్రీజ్‌లోకి దిగిన వెంటనే మ్యాచ్ సీన్ పూర్తిగా మారిపోయింది. స్పిన్నర్లపై దూకుడుగా, పేసర్లపై పవర్ ఫుల్ షాట్లతో అతడు బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 19 బంతుల్లోనే అర్ధశతకం సాధించడం ఈ వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ తరపున వేగవంతమైన అర్ధశతకాలలో ఒకటిగా నిలిచింది. హెట్‌మైయర్ 5 వరుస సిక్సర్లు, 5 ఫోర్లు బాదడంతో జింబాబ్వే బౌలర్లపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. మరో వైపు బ్యాటింగ్ చేసిన సహ చరులు కూడా స్థిరంగా నిలబడి భాగస్వామ్యాన్ని నిర్మించడంతో వెస్టిండీస్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్లింది. డెత్ ఓవర్లలో మరింత దూకుడు చూపితే వెస్టిండీస్ 180ం స్కోర్ దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు జింబాబ్వే బౌలర్లు పవర్‌ప్లేలో చూపిన క్రమశిక్షణను మిడిల్ ఓవర్లలో కొనసాగించలేకపోయారు. ముఖ్యంగా హెట్‌మైయర్ వేగంగా పరుగులు చేయడంతో మ్యాచ్‌పై వెస్టిండీస్ పట్టు సాధించింది

# త్రివిక్రమ్-వెంకి కాంబోలో ఎకె 47




టాలీవుడ్‌లో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం ఎకె 47' విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు 40 శాతం షూటింగ్ పూర్తవగా వెంకీ టీం దుబాయ్‌కు వెళ్లనుందట.10 రోజులపాటు దుబాయ్‌లో సాగనున్న షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను ప్లాన్ చేసిందట త్రివిక్రమ్ టీం. దుబాయ్‌లో వచ్చే సీన్లు సినిమాను ఎలివేట్ చేసేలా రిచ్‌గా ఉండబోతున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీలో పాపులర్ తమిళ కమెడియన్ యోగిబాబు కూడా నటిస్తున్నట్టు తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సినిమా షూటింగ్ జూన్ కల్లా పూర్తి కానుందని సమాచారం.ఇప్పటికే 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ చిత్రాలకు రైటర్ హీరో కాంబోగా కలిసి పనిచేసిన త్రివిక్రమ్-వెంకీ ఇప్పుడు డైరెక్టర్ హీరోగా మొదటిసారి చేతులు కలపడంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇటీవల విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నాయి.ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోపాటు క్రైం ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.

# టీమిండియా సెమీ-ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం

టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌కు అనూహ్యమైన భారీ షాక్ తగిలింది. ఆదివారం నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా 76 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయం భారత జట్టు సెమీ-ఫైనల్ అవకాశాలను తీవ్రంగా సంక్లిష్టం చేసింది. కేవలం ఓటమి మాత్రమే కాకుండా, భారీ తేడాతో ఓడిపోవడంతో భారత జట్టు నెట్ రన్ రేట్ఘోరంగా దెబ్బతింది. ప్రస్తుతం టీమిండియా నెట్ రన్ రేట్ -3.800గా నమోదైంది. ఇది సెమీస్ రేసులో భారత్‌కు తీవ్ర ప్రతికూలంగా మారింది. టీమిండియా సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే, మిగిలి ఉన్న రెండు సూపర్ 8 మ్యాచ్‌లలో భారీ విజయాలు సాధించడం తప్పనిసరి. భారత్ తమ తదుపరి మ్యాచ్‌లలో వెస్టిండీస్, జింబాబ్వే జట్లతో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌లలో విజయాలు సాధించడం ద్వారా భారత్ ఖాతాలో నాలుగు పాయింట్లు వచ్చి చేరతాయి. అయితే, కేవలం విజయాలు మాత్రమే సరిపోవు. నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకోవడం అత్యవసరం, ఎందుకంటే గ్రూప్‌లో ఇతర జట్లు కూడా నాలుగు పాయింట్లతో ముగించే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితులలో, మెరుగైన నెట్ రన్ రేట్ కలిగిన జట్టే సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. ఈ మ్యాచ్ ఓడిపోవడంతో భారత్ పూర్తిగా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ భారత్ మిగిలిన రెండు మ్యాచ్‌లలో విజయం సాధించినా, మరో రెండు జట్లు కేవలం రెండు పాయింట్లు మాత్రమే సాధిస్తే భారత్ సెమీస్‌కు చేరుకుంటుంది. అయితే, ఒకవేళ మరో రెండు జట్లు కూడా నాలుగు పాయింట్లతో ఉంటే, అప్పుడు టీమిండియాకు సెమీస్ చేరడం కష్టమవుతుంది. ఈ సంక్లిష్ట పరిస్థితులలో టీమిండియా తన నెట్ రన్ రేట్‌ను సాధ్యమైనంత మేరకు మెరుగుపరుచుకోవడంపై దృష్టి సారించాలి. సెమీ-ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే టీమిండియాకు కొన్ని నిర్దిష్ట పరిస్థితులు అనుకూలించాలి. ఉదాహరణకు, భారత్ మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఒకటి మాత్రమే గెలిస్తే, అప్పుడు దక్షిణాఫ్రికా తమ మిగిలిన అన్ని మ్యాచ్‌లలోనూ గెలవాల్సి ఉంటుంది. అంతేకాకుండా, వెస్ట్ ఇండీస్ వర్సెస్ జింబాబ్వే మధ్య జరిగిన మ్యాచ్ విజేతను టీమిండియా ఓడించాల్సి ఉంటుంది. అలాంటి సందర్భంలో, భారత్, వెస్ట్ ఇండీస్, జింబాబ్వే జట్లు తలా రెండు పాయింట్లతో ఉంటాయి. ఈ స్థితిలో, మెరుగైన నెట్ రన్ రేట్ కలిగిన జట్టు ముందంజ వేస్తుంది. ఇది టీమిండియాకు మరింత ఒత్తిడిని పెంచుతుంది. భారత జట్టు తమ తదుపరి మ్యాచ్ ఈ నెల 26వ తేదీన జింబాబ్వేతో చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియం వేదికగా తలపడనుంది.

## ఓజి దర్శకుడితో నాని బ్లడీ రోమియో

'ఓజీ' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో నాని ఓ స్టైలిష్ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీ, సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమని సమాచారం. ఈ కాంబినేషన్ ప్రకటించగానే అభిమానుల్లో భారీ ఎ÷-జగ్జైట్మెంట్ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా బాలీవుడ్ సెన్సేషన్ తృప్తి డిమ్రి పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమె సందీప్ రెడ్డి వంగా- ప్రభాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న స్పిరిట్‌లో నటిస్తోంది. ఒకవేళ 'బ్లడీ రోమియో'లో కూడా ఆమె ఓకే అయితే, ఇది ఆమెకు రెండో తెలుగు సినిమా అవుతుంది. 'యానిమల్ ' చిత్రంతో నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న త్రిప్తి, నాని సరసన నటిస్తే ఆ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ రావడం ఖాయం అంటున్నారు సినీ విశ్లేషకులు. ఒకవైపు రా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్, మరోవైపు స్టైలిష్ యాక్షన్ డ్రామా ఇలా రెండు విభిన్న జానర్లలో నాని తన నటనా పరిధిని విస్తరించుకుంటున్నాడు. కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చే హీరోగా పేరు తెచ్చుకున్న నాని, ఈ రెండు సినిమాలతో మరోసారి తన రేంజ్‌ను నిరూపించు కునేందుకు సిద్ధమవుతున్నాడు. మొత్తానికి 'ది ప్యారడైజ్' మరియు 'బ్లడీ రోమియో' ప్రాజెక్ట్‌లు నాని కెరీర్‌లో కీలక మైలురాళు ్లగా నిలవనున్నాయా అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అధికారిక ప్రకటనలు వెలువడే వరకు ఈ క్రేజీ కాంబినేషన్‌లపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి.

# ఆరా ఆఫ్ ఉస్తాద్ రెండో పాట విడుదల




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి దర్శకుడు హరీష్ శంకర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం మార్చి 26న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుపుకుంటుంది. ఇందులో భాగంగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.పవన్ కళ్యాణ్ రెండు దశాబ్దాలుగా మెడపై చెయ్యి వేసుకునే మేనరిజాన్ని గుర్తు చేస్తూ, దానికి మాటల రూపం ఇవ్వాలనే ఆలోచనతోనే 'నేను మెడ ముట్టుకుంటే తొడ కొట్టినట్టే' అనే డైలాగ్ వచ్చిందన్నారు. ఈ హుక్ లైన్ చెప్పగానే డీఎస్పీ ఉత్సాహంగా స్పందించారని తెలిపారు.

మాస్ హుక్ లైన్‌లో కూడా ఫిలాసఫీ చెప్పొచ్చని దేవిశ్రీ ప్రసాద్ తనకు కాంప్లిమెంట్ ఇచ్చారని చెప్పారు. ఈ పాటను రచయిత చంద్రబోస్ కేవలం రెండు రోజుల్లో ఎనిమిది గంటల్లో రాశారని వెల్లడించారు. ఇది కేవలం అభిమానంతో రాసిన పాట కాదు. పవన్ కళ్యాణ్ లైఫ్ స్టైల్, ఆయన జర్నీపై అవగాహనతో వచ్చిన పాట. ఆయన వ్యక్తిత్వం, కష్టపడే స్వభావం ఈ పాటలో ప్రతి లైన్‌లో కనిపిస్తుంది. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయనకు విజయాలు రాత్రికి రాత్రే రాలేదు. ఆ ప్రయాణం మొత్తం ఈ పాటలో వినిపిస్తుంది' అని హరీష్ శంకర్ అన్నారు.అభిమానులు పవన్ కళ్యాణ్‌కు పాలాభిషేకం చేస్తారని, కానీ దేవిశ్రీ ప్రసాద్ ఈ పాటతో పాటాభిషేకం చేశారని, చంద్రబోస్ తన సిరాతో సిరాభిషేకం చేశారని ఆయన పేర్కొన్నారు. అయితే పవన్ కళ్యాణ్ డబ్బుకి ఏమాత్రం లొంగని వ్యక్తి అని హరీష్ శంకర్ స్పష్టం చేశారు. 'గబ్బర్ సింగ్' తర్వాత అనేక మంది నిర్మాతలు, కార్పొరేట్ సంస్థలు సినిమాలు, యాడ్స్ కోసం సంప్రదించారని తెలిపారు. 2012లోనే పాన్ ఇండియా అనే పదం లేకపోయినా, ఒక యాడ్ కోసం షారుఖ్ ఖాన్ తీసుకునేంత రెమ్యూనరేషన్‌ను పవన్ కళ్యాణ్‌కు ఆఫర్ చేశారని చెప్పారు. అయితే ఆరోగ్యానికి హానికరమైన లేదా చిన్నపిల్లలకు మంచిది కాని ఉత్పత్తులకు ప్రచారం చేయడం ఇష్టం లేక ఆయన కొన్ని కోట్ల రూపాయల యాడ్స్‌ను తిరస్కరించారని వెల్లడించారు. ఇక సినిమాలో సాంగ్స్, డాన్స్, డైలాగ్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్, డ్రెస్సింగ్ స్టైల్, హెయిర్ స్టైల్ అన్నీ ఉంటాయి. 2 గంటల 35 నిమిషాల సినిమాలో దాదాపు 2 గంటలు పవన్ కళ్యాణ్‌ను తృప్తిగా చూస్తారు' అని హరీష్ శంకర్ నమ్మకం వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609